## సరిహద్దుల వైపు కదులుతున్న పాక్

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక





సూర్యాపేట | శుక్రవారం | 10-04-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:147 | పేజీలు: 4 | వెల: రూ.1/-



### లెబనాన్‌పై ఇజ్రాయెల్
## భీకర దాడులు

- అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం
- ఒప్పందం కుదిరిన గంటల్లోనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు
- కాల్పుల విరమణ లెబనాన్‌కు వర్తించదని ఇజ్రాయెల్, అమెరికా స్పష్టీకరణ

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్09**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్.. లెబనాన్‌పై భీకర వైమానిక దాడులకు దిగింది.

### బెంగాల్‌లో
# బీజేపీదే విజయం

- ఐదేళ్ల క్రితం నాటి నందిగ్రామ్ ఫలితమే ఇప్పుడు బెంగాల్ అంతటా వస్తుందన్న మోదీ
- బెంగాల్ అభివృద్ధికి, చరిత్ర తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్న ప్రధాని
- బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**

బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ అద్భుత విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. హల్దియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓడిపోయారని గుర్తు చేశారు. ఈసారి రాష్ట్రమంతా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఇప్పుడు భవానీపూర్‌లో (మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు) కూడా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఈ ఎన్నికలు బెంగాల్ అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్నారు. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోందని విమర్శించారు. ప్రైవేటు రంగాల్లో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని మోదీ పేర్కొన్నారు. బెంగాల్ యువతను తృణమూల్ కాంగ్రెస్ ఎంతో మోసం చేసిందని, ఆ పాపాలు ఊరికే పోవని హెచ్చరించారు. బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాగానే కేంద్ర పథకాలు ఇక్కడ అమల్లోకి వస్తాయని హామీ ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్యాయాలు, కుంభకోణాలపై విచారణ జరిపి, కారకులైన వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

# విజయవాడ టెర్రర్ కేసు

### మరో ఆరుగురు నిందితులు పోలీసుల కస్టడీకి

**అమరావతి,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ టెర్రర్ లింక్స్ కేసులో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో అరెస్టయిన మరో ఆరుగురు నిందితులను కొత్తపేట పోలీసులు నేటి నుంచి ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. ఈ నెల 13వ తేదీ వరకు వీరిని విచారించేందుకు విజయవాడ సీజేఎం కోర్టు పోలీసులకు అనుమతి మంజూరు చేసింది.

# పాకిస్థాన్‌ను నమ్మలేం

### ఇరాన్-అమెరికా చర్చలపై ఇజ్రాయెల్ సంచలన వ్యాఖ్యలు

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్09**

అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న కాల్పుల విరమణ చర్చల్లో పాకిస్థాన్ పోషిస్తున్న మధ్యవర్తి పాత్రపై ఇజ్రాయెల్ అనుమానాలు వ్యక్తం చేసింది. పాకిస్థాన్‌ను విశ్వసనీయమైన మధ్యవర్తిగా తాము పరిగణించడం లేదని భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ కుండబద్దలు కొట్టారు.





### చమురు నౌకలకు
## క్రిప్టో టోల్

- హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలపై టోల్ విధించనున్న ఇరాన్
- అనుమతి లేకుండా ప్రవేశిస్తే సైనిక చర్య తప్పదని హెచ్చరిక

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్09**

అమెరికాతో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, ప్రపంచంలోనే అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గం హర్మూజ్ జలసంధిపై పట్టు బిగించేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్లపై బ్యారెల్‌కు ఒక డాలర్ చొప్పున టోల్ విధించాలని, ఆ చెల్లింపులను క్రిప్టోకరెన్సీ రూపంలో స్వీకరించాలని యోచిస్తున్నట్లు 'ఫైనాన్షియల్ టైమ్స్' ఒక కథనంలో పేర్కొంది.

## ముగిసిన జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలు

- ఏప్రిల్ 20న పేపర్ 1 ఫలితాలు విడుదల చేయనున్న ఎన్టీఏ
- దేశవ్యాప్తంగా 11.23 లక్షల మంది విద్యార్థులు హాజరు

**న్యూఢిల్లీ,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**



దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2026 సెషన్ 2 పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అధికారిక ప్రకటన విడుదల చేసింది. పేపర్ 1 (బీఈ/బీటెక్) ఫలితాలను ఏప్రిల్ 20వ తేదీలోగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 2, 4, 5, 6, 8 తేదీల్లో పేపర్ 1 (బీఈ/బీటెక్), ఏప్రిల్ 7న పేపర్ 2 (బీఆర్క్/బీ-ప్లానింగ్) పరీక్షలు నిర్వహించారు.

## 'జగన్ 2.0 - మావిగన్ 2029'

- అమరావతి రాజధానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న వైసీపీ
- తాడేపల్లిలోని జగన్ నివాసం ముందు మావిగన్ కు మద్దతుగా ఫ్లెక్సీ
- సమాజానికి అండ మావిగన్ అంటూ ఫ్లెక్సీపై పేర్కొన్న వైనం

**అమరావతి,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**

తాడేపల్లిలోని వైసీపీ అధినేత జగన్ నివాసం వద్ద 'మావిగన్' ఫ్లెక్సీ వెలిసింది. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు ( కారిడార్‌ను రాజధానిగా అభివృద్ధి చేయాలన్న జగన్ ప్రతిపాదనకు మద్దతుగా ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీపై ఆసక్తికర నినాదాలను పొందుపరిచారు.






### నల్లమల అడవిలో
## భారీ కార్చిచ్చు

- మహానంది సమీపంలోని నల్లమల అడవిలో భారీ కార్చిచ్చు
- అదుపులోకి రాకుండా విస్తరిస్తున్న మంటలు
- మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న అటవీ శాఖ సిబ్బంది

**అమరావతి,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**

నంద్యాల జిల్లా, మహానంది మండలం పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో భారీ కార్చిచ్చు చెలరేగింది. బుధవారం రాత్రి దయ్యాలతిప్ప, మోకాళ్ల తిప్ప, మోటు వంటి అటవీ ప్రాంతాల్లోకి మంటలు చెలరేగాయి. మంటలు అదుపులోకి రాకుండా విస్తరిస్తూనే ఉన్నాయి. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

### బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు భవిష్యత్తులో
# కలిసిపోతాయి

- జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం
- ముఖ్యమంత్రిపై జీవన్ రెడ్డి విమర్శలను తప్పుబట్టిన టీపీసీసీ చీఫ్
- ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను సీఎంగా ఎన్నుకున్నారని వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్09 ,(నిజం చెపుతాం)**

కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# పొంగులేటి కాదు, పొంగు'లూటీ'

- తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు: హరీశ్ రావు
- రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారన్న హరీశ్ రావు
- ముఖ్యమంత్రి చెప్పింది తప్పని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చెప్పలేదని ప్రశ్న

**హైదరాబాద్,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**

తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుమతులు లేకుండానే నడుపుతున్నారని రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. పొంగులేటికి చెందిన ఈ



కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం చెప్పడం, అధికారులు నోటీసులు ఇవ్వడం తప్పా లేక తన కంపెనీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.

### అమరావతికి అండగా
# కేంద్రం మరో నిర్ణయం

### రూ. 2534 కోట్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను సిద్ధం చేసిన సీపీడబ్ల్యూడీ

**అమరావతి,ఏప్రిల్09,(నిజం చెపుతాం)**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ (కేంద్ర సచివాలయం) నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసింది. సుమారు రూ. 2534 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను కేంద్ర ప్రజా పనుల విభాగం (సీపీడబ్ల్యూడీ) కేంద్ర కేబినెట్ ఆమోదానికి పంపింది.



# నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

**.ఎమ్మెల్యే మందుల సామెల్**

నాగారం ఏప్రిల్ 09.నిజం చెబుతాంరైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.గురువారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ,ఈటూర్ గ్రామాలలో ఐ కె పి, పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు కనీస వసతులు కల్పించాలని అని అన్నారు.రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని అన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజ్ స్రవంతి నరేష్ సి ఈ ఓ విజయకృష్ణ రెడ్డి తోడుసు లింగయ్య పానుగంటి నరసింహారెడ్డి



సర్పంచులు ఎర్ర సావిత్రి యాదగిరి వంగూరి దామోదర్ ఉపసర్పంచ్ బాను ప్రకాష్ రామ్ రెడ్డి నాతి వెంకన్ రవి కర్ణాకర్ లక్ష్మీ కాంత్ యాదగిరి సర్వన్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ఎమ్మార్వో ని మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ టీం

తల్లాడ ఏప్రిల్ 9... నిజం చెప్తాం... ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు ఎమ్మార్వో అండ్ మెజిస్ట్రేట్ మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం కల్లూరు కి నూతనంగా వచ్చినటువంటి ఎంఆర్ఓ ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు శాలువాతో బొకేతో సన్మానించడం జరిగినది అదేవిధంగా వైరా టి డబ్ల్యూ ఆర్ జె ఎస్ స్కూల్ అండ్ కాలేజీ లో విద్యార్థినిలకు శ్రీ చట్టములపై అవగాహన కార్యక్రమము పెట్టడం జరిగినది యొక్క చట్టములు ఫోక్సు చట్టం సైబర్ నేరాలు విద్య హక్కు చట్టం బాల కార్మికుల చట్టం తదితర చట్టాలపై



అవగాహన కార్యక్రమం పెట్టడం జరిగినది అదేవిధంగా 2013 ఇంటర్నల్ కమిటీ వేయాలి అని అడగగా వెంటనే స్పందించి కమిటీ పామ్ చేసినటువంటి ప్రిన్సిపాల్ మేడంకి మరియు ఉ పాధ్యాయులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను అదే విధంగా యొక్క సన్మాన కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ చిన్న ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మాలోత్ కళ్యాణి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాములు కల్లూరు మండల ప్రెసిడెంట్ ఎస్ కె కాసిం బి తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినదీా

# మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





ఇచ్చోడా, ఏప్రిల్ 9 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)గిరిజన గ్రామాల రోడ్లకు అటవీ అనుమతులు వెంటనే కల్పించాలి,పలు ప్రాంతాల్లో కావలసిన 3 పేస్ విద్యుత్ కొరకు అటవీ అధికారులు ఇబ్బందులు పెట్టొద్దు,గిరి వికాసం బోర్ వేల్స్ కు అనుమతి ఇవ్వాలి,గ్రామాల్లో బలవంతంగా ప్లాంటేషన్లు చేయకూడదు,అటవీ సమస్యలపై ఈరోజు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూరోడ్లకు అటవీ అనుమతులుబోథ్ నియోజకవర్గంలో గల అనేక గిరిజన గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కనీస రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించేందుకు అటవీ అనుమతులు కల్పించాలి.3 పేస్ కరెంట్ కష్టాలుబోథ్ నియోజకవర్గంలో గల అనేక గ్రామాలకు ఇప్పటికి కనీస విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం బాధాకరం. విద్యుత్ సౌకర్యాలు లేని గ్రామాల్లో 3 పేస్ విద్యుత్ సరఫరా కొరకు తక్షణమే అనుమతులు కల్పించాలి.బోర్ వేల్సిరి వికాసంలో భాగంగా మంజూరు అవుతున్న బోర్లకు అటవీ అధికారులు అడ్డుకొని గిరిజన రైతులకు అన్యాయం చేయొద్దని కోరారు.బలవంతపు మొక్కల పెంపకంఅనేక గ్రామాల్లో అటవీ అధికారులు బలవంతపు మొక్కలు నాటడం సరికాదని ఆ కార్యక్రమాలను వెంటనే ఆపేయ్యాలని సూచించారు.

# జాన్సన్ నాయక్ ని సన్మానించిన కేటీఆర్!!

జన్నారం,ఏప్రిల్ 09,(నిజం చెపుతాం న్యూస్)
ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికల్లో అధికార పార్టీ సృష్టించిన అనేక అడ్డంకులను ఎదుర్కొని,అప్రజాస్వామిక విధానాలపై ధైర్యంగా పోరాడిన ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కేటీఆర్ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..జాన్సన్ నాయక్ చూపిన పోరాట పటిమను,పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ప్రత్యేకంగా కొనియాడారు.ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేయకుండా పార్టీ క్యాడర్‌ను నడిపించిన తీరును కేటీఆర్ ప్రశంసించారు.ఖానాపూర్ నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో జాన్సన్ నాయక్ పాత్ర కీలకమని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి పార్టీకి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు,కార్యకర్తలు పాల్గొని జాన్సన్ నాయక్ గారికి అభినందనలు తెలియజేశారు.



# మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చడమే మా లక్ష్యం!!

**- పానకల్ సర్పంచ్ జక్కు సుష్మ-భూమేష్**

జన్నారం,ఏప్రిల్ 09,(నిజం చెపుతాం న్యూస్)వేసవి కాలం దృష్ట్యా పెరుగుతున్న ఎండల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు,వారి దాహార్తిని తీర్చడమే ప్రథమ లక్ష్యమని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ-భూమేష్ అన్నారు.గురువారం జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రస్తుతం ఎండలు విపరీతంగా ముదురుతున్నాయని,బాటసారులు,కూలీలు మరియు స్థానిక ప్రజలు దాహంతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు అందుబాటులో చల్లని నీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన,చల్లని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామస్తుల సౌకర్యార్థం సర్పంచ్ తీసుకున్న ఈ చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జన్నారంలో ఘనంగా ఎన్.ఎస్.యూ.ఐ ఆవిర్భావ దినోత్సవం!!

**పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

జన్నారం,ఏప్రిల్ 09,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రంలో భారత జాతీయ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై,ఎన్.ఎస్.యూ.ఐ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఎన్.ఎస్.యూ.ఐ వెన్నుముక:-ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి ఎన్.ఎస్.యూ.ఐ ఒక వెన్నుముక వంటిదని అభివర్ణించారు.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థి లోకం సమస్యలపై పోరాడటంలో ఎన్.ఎస్.యూ.ఐ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు.విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.యువజన కాంగ్రెస్,ఎన్.ఎస్.యూ.ఐ సమీక్షా సమావేశం:-
జెండా ఆవిష్కరణ అనంతరం,జన్నారంలోని హరిత రిసార్ట్స్‌లో



నిర్వహించిన యువజన కాంగ్రెస్ మరియు ఎన్.ఎస్.యూ.ఐ నాయకుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.రాబోయే రోజుల్లో అనుబంధ సంఘాలు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ మరియు ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వభూములల్లో అక్రమ మట్టి దందా

నిజం ప్రతినిధి : పరిగి నియోజకవర్గం పరిగి మండల పరిధిలోని ఖుదావన్ పూర్, జాపర్పల్లి పరిసర ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువ చేసే మట్టిని మాయం చేస్తున్న కొందరు పెద్దమనుషులు సిండికేటుగా ఏర్పడి రాత్రి పగలు అన్న తేడా లేకుండా జోరుగా మట్టి త్రవ్వకాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు అధికారులకు మామూళ్లు భారీగా అందుతుండడంతో కొందరు బడాబాబులు ( నాయకులు ) ఇష్టా రాజ్యాంగా యదేచ్ఛగా దందాను మొదలు పెట్టారు అంటే వీరివెనకాల పెద్దనాయకుల హస్తం ఉన్నట్లు సమాచారం అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి పగలు తేడా లేకుండా ఈ మట్టిని అక్రమంగా వేరే ప్రదేశాలకు ఎగుమతి



చేసుకొని కోట్లు గాడిస్తున్నారు దీనిని వెంటనే రెవిన్యూ అధికారులు అదేవిదంగా పోలీస్ అధికారులు వెంటనే పట్టించుకోని నిలిపి వేయాలని గ్రామంలోని ప్రజలు కోరుచున్నారు

# అభివృద్దే ధ్యేయంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కమల్

నిజం ప్రతినిధి : పరిగి నియోజకవర్గం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డ్ న్యామత్ నగర్ ప్రజల దీర్ఘకాలిక మంచినీటి సమస్యను గుర్తించి, దానికి శాశ్వత పరిష్కారం అందించాలనే సంకల్పంతో మున్సిపల్ వైస్ చైర్మన్ కమల్ పైప్ లైన్ పనులను ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్నారు.ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఒక పెద్ద ఊరటగా మారింది. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందేలా



చర్యలు తీసుకోవడం ద్వారా కమల్ ప్రజల మనసులను గెలుచుకుంటున్నారుఅభివృద్ధి అంటే మాటల్లో కాదు, పనుల్లో చూపించాలి అనే నమ్మకంతో ముందుకు సాగుతున్న కమల్ , న్యామత్ నగర్ అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి సమస్యను పరిష్కరించడంలో ముందుండే నాయకత్వం ఆయనది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, కమల్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన గ్రామస్తులు

# శ్రీరాంనగర్ బి బ్లాక్ సి బ్లాక్ కి చందిన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కార్యాలయం లో శ్రీరాంనగర్ బి బ్లాక్ సి బ్లాక్ కి చందిన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.



# హింసకు పిలుపు ఇచ్చిన ఖర్గే వ్యాఖ్యలు -- ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

**హిందువులపై కాంగ్రెస్ పార్టీ విధానాలను అర్థం చేసుకోండి**
**-- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

ఫరూఖ్ నగర్ ఏప్రిల్ 09 నిజం చెపుతాం (శివ)బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచార సభలో చేసిన అభ్యంతరకరమైన, తీవ్ర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దేశంలో ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి స్వయంగా ముస్లిం సమాజానికి నమాజ్‌ను పక్కన పెట్టి బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను చంపాలని పిలుపునివ్వడం అత్యంత బాధ్యతారాహిత్యమని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై బహిరంగ దాడి అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలను కలిపే బాధ్యత ఉన్న నాయకులు సమాజాన్ని విభజించేలా, ఒక వర్గాన్ని మరొక వర్గంపై హింసకు ప్రేరేపించేలా మాట్లాడటం దేశానికి ప్రమాదకర సంకేతమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ద్వేషాన్ని రెచ్చగొట్టి దేశ ఐక్యతను దెబ్బతీసే అవకాశం ఉందని హెచ్చరించారు.బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఎప్పటికీ దేశ ఐక్యత, సమగ్రత కోసం పని చేస్తారని, దేశం కోసం ఎంతో మంది తమ ప్రాణాలు అర్పించిన




విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాంటి కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని "చంపుతాం" అనే విధంగా బెదిరింపులు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.
అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ మరియు మమతా బెనర్జీ పాలనలో అనేక ప్రాంతాల్లో రాజకీయ హింసకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బలి అయిన ఘటనలను ఆయన ప్రస్తావించారు. అయినప్పటికీ, బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ ఎప్పటికీ దేశ సమగ్రత, ఐక్యత కోసం మాత్రమే పని చేస్తాయని స్పష్టం చేశారు.
దేశ ప్రజలందరూ ఇలాంటి హింసా ప్రేరేపణ వ్యాఖ్యలను ఖండించాలని, రాజకీయాల్లో విభేదాలు సహజమైనప్పటికీ హింసకు పిలుపునివ్వడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరాదని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.చివరిగా, దేశం శాంతి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలతో ముందుకు సాగాలని, రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం





**బూత్ కమిటీలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మద్దతు కోరుతూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. సర్పంచ్

నాగారం ఏప్రిల్ 09 .నిజం చెప్యూటాంరైతుల వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని నాగారం బంగ్లా సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న అన్నారు. గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంబించి ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఓ కృష్ణ కాంత్ ఏపీఎం వెంకన్న రేణుక వీరయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్య రక్షణే --- పోషణ మాస లక్ష్యం

**అంగన్వాడి సూపర్వైజర్ రేవతి**

గరిడేపల్లి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం) ప్రభుత్వం పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని, మరియు పిల్లలను ఆరోగ్యకరంగా ఉంచాలనే సంకల్పంతోనే ప్రతి సంవత్సరం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోపరుచుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ పి రేవతి కోరారు. హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీ లిఖిత ఆదేశాల మేరకు గురువారం రోజు గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించినారు. ముఖ్యంగా ప్రసవించిన గంటలోపు ముర్రు పాలను త్రాగించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంపొందించవచ్చునని, మరియు పాలిచ్చేటప్పుడు తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసినారు.

పిల్లలలో మెదడు వికాసాన్ని పెంపొందించడం, పిల్లలు



ఆరోగ్యకరంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార నియమాలను గురించి వివరించడం జరిగింది.

పిల్లలలో పోషకాహార లోపాన్ని గుర్తించిన వారికి అంగన్వాడీల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించటంతో పాటు స్థానికంగా దొరికే ఆహారం పై కూడా అవగాహన కల్పించి సూచనలు సలహాలను ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

గరిడేపల్లి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం) గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గురువారం రోజు జరిగిన కార్య క్రమంలో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మరియు ఉప సర్పంచ్ సంజీవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా అసురక్షిత లైంగిక ప్రక్రియల వలన ఈ వ్యాధి సోకుతుందని అన్నారు. మరియు అసురక్షితమైన రక్తమార్పిడి వలన అదేవిధంగా ఒకరికి వాడిన సిరంజిలను మరొకరికి వాడటం వలన వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధికి సంబంధించిన పరీక్షలను ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి జిల్లా ఆసుపత్రిలో ఆర్ట్ ట్రీట్మెంట్ కు సంబంధించిన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. తదుపరి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్రమిత వ్యాధులకు సంబంధించిన ఎన్ సి



డి క్యాంపును నిర్వహించ టం జరిగింది. బీపీ షుగర్ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, అశోక్, సి హెచ్ ఓ నరసింహ, సూపర్వైజర్స్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, సెక్రటరీ నాగేశ్వరరావు, వెంకన్న, నర్సిరెడ్డి, ఏఎన్ఎం కవిత, అంజలి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు బట్టల పంపిణీ -- వేసవి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన

సింగరేణి ఏప్రిల్ 9(నిజం న్యూస్):ఈ రోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా, గౌరవ సర్పంచ్ శ్రీ వాంకుడోత్ హనుమంతరావు గారు బొక్కలతండ గ్రామంలో ఉన్న అంగన్వాడీ ప్రీ-స్కూల్ చిన్నారులకు బట్టలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. అలాగే వేసవి కాలంలో పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నందున తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

వేసవిలో పిల్లలకు తగినంత నీరు ఇవ్వడం,




శుభ్రత పాటించడం, పోషకాహారం అందించడం, ఎండ వేడి నుంచి రక్షణ కల్పించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖేడ్: విద్యుత్, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి- ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ ఏప్రిల్ 09(నిజంచెపుతా) నారాయణఖేడ్ మండల పరిధిలోని విద్యుత్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు మరియు తాగునీటి ఎద్దడిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

సమీక్షా సమావేశంలోని ముఖ్య అంశాలు:

ఎండకాలం దృష్ట్యా మండలంలోని ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, అవసరమైన చోట కొత్త బోర్లు లేదా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు.

విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, వ్యవసాయానికి మరియు గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్తును అందించాలని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఎక్కడైనా లూజ్ వైర్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమేనని, ఇందులో నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల విద్యుత్ శాఖ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మక్క--సారలమ్మ, గంగమ్మ తల్లి గద్దెల ఏర్పాటు -- సర్పంచ్ మేదరి టోనీ ప్రత్యేక పూజలు

సింగరేణి ఏప్రిల్ 9(నిజం న్యూస్):సింగరేణి గ్రామ పంచాయతీ పరిధిలోని మెగా నర్సరీ ఆవరణంలో సమ్మక్క--సారలమ్మ, గంగమ్మ తల్లి గద్దెలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మేదరి టోనీ గారు గద్దెలను సందర్శించి దీపారాధన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.



అనంతరం మొక్కలు నాటి, గ్రామం రోజురోజుకూ అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. మెగా నర్సరీని మరింత సుందరంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, సుజాత, శారద, గురమ్మ, రత్నకుమారి, శంకర్, బద్దె వీరభద్రం, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## బజ్య తండా గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సింగరేణి ఏప్రిల్ 9(నిజం న్యూస్):బజ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలో =ఒడీ రోడ్డునుండి స్మశాన వాటిక వరకు నూతనంగా మంజూరు అయిన సీసీ రోడ్డు పనులకు ఈ రోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ శ్రీ వాంకుడోత్ హనుమంతరావు గారు, ఉప సర్పంచ్ బి. మోహనరావు గారు, పంచాయతీ కార్యదర్శి ధారావత్ జ్యోతి గారు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ వాంకుడోత్ హనుమంతరావు గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ




అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.

గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఒక ముఖ్యమైన అడుగు అవుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పెద్దిపల్లి పెర్రి వేలంపాట.. ఖరార్..





చర్ల ఏప్రిల్ 9 (నిజ చెపుతా) మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీ పెర్రి వేలం పాట ఎట్టకేలకు ఖరార్ అయినట్లు ఎంపీడీవో ఈదయ్య తెలిపారు. గత సంవత్సరం పెర్రి వేలంపాట. 14. 60 లక్షలకు పాటదారులు ముందుకు రాగా. ఈ సంవత్సరం పాటదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మూడు సార్లు వాయిదా పడింది. జిల్లా పంచాయతీల అధికారి (డిపిఓ ) సుధీర్ ఆదేశాల మేరకు తెల్లం భీమరాజుకు రూ 7 లక్షల 90 వేలకు పాట దక్కింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనితి కృష్ణ, ఉప సర్పంచ్ భూపతి రాజు నరసింహారాజు, పంచాయతీ కార్యదర్శి సామ్రాజ్యం, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు కణితి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాటదారులు పాల్గొన్నారు.

# నిర్మల్ గడ్డపై వీర పోరాటం రాంజీ గోండ్ బలిధానం చిరస్మరణీయం

నిర్మల్ ఏప్రిల్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ గడ్డ సాక్షిగా నిజాం బ్రిటిష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన మహావీరుడు రాంజీ గోండ్ అని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కొనియాడారు. రాంజీ గోండ్ వర్ధంతి పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని చైన్ గేట్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి విముక్తి కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన వెయ్యి మంది వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఏకకాలంలో అంగ్లేయులు నైజాం పాలకుల అణచివేతపై తిరుగుబాటు బావుటా ఎగురవేసి ప్రథమ స్వాతంత్ర సంగ్రామాన్ని ఈ నేలపై నడిపించిన అసమాన యోధుడు రాంజీ గోండ్ అని ఆయన కీర్తించారు. రాంజీ గోండ్ సాహసం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ మేడిశెమ్మే రాజు జిల్లా ఆఫీస్ సెక్రటరీ అల్లం భాస్కర్ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి సీనియర్ నాయకులు అయ్యన్న గారి రాజేందర్ కందుల హరీష్ పాల్గొన్నారు.




## మీడియాపై ఏ పార్టీ దాడి చేసినా నేను ఖండిస్తా: వెంకయ్యనాయుడు

మీడియా స్వేచ్ఛ, మాతృభాష ప్రాముఖ్యతపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్తూరులోని ఎన్వీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన, నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆయన స్పందిస్తూ... వార్తల్లో అసత్యాలు ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలను ఏ రాజకీయ పార్టీ చేసినా తాను తీవ్రంగా ఖండిస్తానని స్పష్టం చేశారు. మాతృభాషను మర్చిపోవడం అంటే అమ్మను మర్చిపోవడమేనని, జన్మనిచ్చిన తల్లిని, ఊరిని, దేశాన్ని ఎప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా ఊబిలో పడి సమయాన్ని వృథా చేయవద్దని, చదువుతో పాటు ఆటలకు, యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకినని, అయితే సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాలను ప్రోత్సహిస్తానని వెల్లడించారు. ఆహారపు అలవాట్లను మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**

**- ఖమ్మం విద్యాశాఖ ఎఫ్.ఆర్.ఎస్. హాజరు లో రాష్ట్రంలో అగ్రస్థానం- ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం**





మధిర , ఏప్రిల్– 9:నిజం చెపుతాం విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు
విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు. విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు. ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించ నున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.వా

# భారతీయ ధర్మ స్వరూపం గోమాతకు జాతీయ హోదా దక్కాలి ఏప్రిల్ 27న దేశవ్యాప్త చైతన్య ఉద్యమానికి నిర్మల్ జిల్లా వేదిక



నిర్మల్ ఏప్రిల్ 9 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):సకల దేవతల నిలయం సర్వ శుభాలకు కారకురాలు అయిన గోమాతను భారత జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ నిర్మల్ గడ్డపై అద్భుతమైన సంకల్పం మొదలైంది

భారతీయ సంస్కృతిలో గోవును కేవలం ఒక జంతువుగా చూడలేదని అది సాక్షాత్తు లక్ష్మీ స్వరూపమని వేద పురాణాలు ఘోషిస్తున్నాయి

గోవు శరీరంలో సకల దేవతలు కొలువై ఉంటారని ఆవును పూజిస్తే ముప్పై మూడు కోట్ల దేవతలను పూజించిన పుణ్యం దక్కుతుందని ప్రతి భారతీయుడి ప్రగాఢ విశ్వాసం

గోవు ముఖ భాగంలో శివుడు శిరస్సున బ్రహ్మదేవుడు కొమ్ముల మొదట్లో ఇంద్రుడు మరియు అగ్ని దేవుడు కొలువై ఉండి విశ్వాన్ని రక్షిస్తున్నారు

ఆవు కళ్ళలో సూర్యచంద్రులు చెవులలో అశ్వినీ దేవతలు మరియు దంతాలలో గరుత్మంతుడు నివసిస్తూ గోమాతకు దివ్యత్వాన్ని ప్రసాదిస్తున్నారు

అంతటి మహిమాన్వితమైన గోమాత నేడు కొన్ని చోట్ల హింసకు గురికావడం మరియు గోహత్యలు జరగడం ప్రతి హిందువు మనసును తీవ్రంగా గాయపరుస్తోంది

ధర్మ పోరాటంలో భాగంగా గోమాతను రక్షించుకోవడం మన బాధ్యత అని గ్రహించిన గో సేవ సమితి ఏప్రిల్ 27ను గోమాత గౌరవ దినోత్సవంగా నిర్వహించాలని పిలుపునిచ్చింది

గోవు ఇచ్చే పాలు అమృతం వంటివని పంచగవ్యాలు మానవ శరీరంలోని సమస్త వ్యాధులను దూరం చేస్తాయని ఆయుర్వేద శాస్త్రం స్పష్టం చేస్తోంది

గోమయం మరియు గోమూత్రం భూమిని సారవంతం చేస్తూ వ్యవసాయ రంగానికి ప్రాణవాయువులా నిలుస్తున్నాయని గో ప్రేమికులు గుర్తు చేస్తున్నారు

ఇంతటి గొప్ప విలువలున్న గోవును చంపడం అంటే మానవత్వాన్ని చంపడమే అని అందుకే గోహత్యలను నిరోధిస్తూ కఠిన చట్టాలు తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు

ఏప్రిల్ 27న ఉదయం ప్రతి గ్రామం మరియు ప్రతి పట్టణం నుండి గో భక్తులు కదలివచ్చి తమ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలపనున్నారు

భారత రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రికి అలాగే గవర్నర్ మరియు ముఖ్యమంత్రి పేరిట వినతి పత్రాలను సమర్పించి గోమాతకు జాతీయ హోదా కల్పించాలని కోరనున్నారు

నిర్మల్ జిల్లా నుంచి మొదలైన ఈ ధర్మ గళం దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికి చేరాలని మరియు ప్రతి ఒక్కరు గో సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు

ఈ బృహత్తర కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గిల్లీ విజయ్ కూన లింగయ్య సుంకరి సాయి పల్దె మహేందర్ గవాస్కర్ భూపేష్ మరియు వేలాది మంది గో ప్రేమికులు పాల్గొననున్నారు

భవిష్యత్తు తరాలకు గోమాత యొక్క గొప్పతనాన్ని అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ఉద్యమం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని వారు కోరారు

గోమాతను జాతీయ జంతువుగా గుర్తించి గౌరవించడం ద్వారానే భారతీయతకు నిజమైన గుర్తింపు లభిస్తుందని నిర్మల్ జిల్లా గో భక్తులు స్పష్టం చేశారు

# బోనకల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించండీ





**సర్పంచ్ బానోతు జ్యోతి**

**బోనకల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ,**

**ప్రమాదాలు జరగకుండా రింగ్ ఏర్పాటు చేయండి**

**సైడ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సహకరించండిలి**

**24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిగా విస్తరించండిలి**

**గ్రామంలోనీ మట్టి రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయండిలి**

**బోనకల్ చెరువుకు కట్టకు రక్షణ గోడ ఏర్పాటు చేయండిలి**

**రైల్వే బ్రిడ్జి కింద ప్రమాదాలు జరగకుండా మెట్లను ఏర్పాటు చేయండి**

**ఆర్ఓబి బ్రిడ్జిపై లైటింగ్ ను ఏర్పాటు చేయాలి**

బోనకల్, ఏప్రిల్ 08 :నిజం చెపుతాం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బోనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, గ్రామంలో ఉన్న పలు సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియజేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

### ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ప్రమాదాలు జరగకుండా రింగ్ ఏర్పాటు చేయండి
బోనకల్ గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న సినిమా హాల్ సెంటర్‌లో నిత్యం జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో, అక్కడ వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , ముఖ్యంగా వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ఈ ప్రదేశంలో రోడ్డు మధ్యలో రింగు (రౌండబౌట్) లేదా డివైడర్ ఏర్పాటు చేయడం అత్యవసరమని అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం స్పష్టమైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పాదచారులు కూడా రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నారునీ,

కాబట్టి తక్షణమే స్పందించి, రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి, అవసరమైతే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని , దీని ద్వారా ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని వారు విన్నవించుకున్నారు.

### సైడ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సహకరించండి

బోనకల్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై ముఖ్యంగా సినిమా హాలు రోడ్డు నుంచి అల్లపాడు రోడ్డు వరకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ మరియు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ మార్గంలో డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో నీరు రోడ్లపై నిల్వ ఉండి, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందనీ, దీంతో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, అదేవిధంగా రాత్రి వేళల్లో సరైన లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాల ప్రమాదం పెరుగుతోంది.

కాబట్టి ఈ ప్రధాన రహదారిపై ఇరువైపులా సమర్థవంతమైన సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, సెంటర్‌లో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు.

### 24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిగా విస్తరించండి

బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సర్పంచ్ బానోతు జ్యోతి కొండ కీలక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 24 గంటల సేవలతో కూడిన ఆసుపత్రిగా మార్పు చేసి, 30 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని వారు కోరారు.

ప్రస్తుతం ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంగా ఉన్న బోనకల్‌లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం అత్యవసరమని అన్నారు.

### గ్రామంలోనీ మట్టి రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయండి

గ్రామంలో ఇప్పటికీ మిగిలి ఉన్న మట్టి రోడ్లను సీసీ (కాంక్రీట్) రోడ్లుగా మంజూరు చేయాలని వారు కోరారు.

ప్రస్తుతం మట్టి రోడ్లు వర్షాకాలంలో బురదగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, పాదచారులు, విద్యార్థులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ

అందువల్ల గ్రామంలోని అన్ని మట్టి రోడ్లను దశలవారీగా సీసీ రోడ్లుగా మార్చి, సౌకర్యవంతమైన రవాణా వసతులు కల్పించాలని భట్టి విక్రమార్కను కోరారు. ఈ చర్యలతో గ్రామ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వారు అభిప్రాయపడ్డరు.

### ఆర్ఓబి బ్రిడ్జిపై లైటింగ్ ను ఏర్పాటు చేయాలి

బోనకల్ ప్రాంతంలోని ఆర్ఓబి బ్రిడ్జిపై సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారను, చీకటి కారణంగా ప్రమాదాలు ఎక్కువగా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ,

ప్రత్యేకంగా రాత్రి సమయంలో బ్రిడ్జిపై దృశ్యమానం తగ్గిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయి కాబట్టి ఆర్ఓబి బ్రిడ్జిపై తక్షణమే స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేసి, అవసరమైతే హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని,

ఈ చర్యలతో ప్రమాదాలను తగ్గించి, ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించవచ్చని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ బోనకల్ గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసి బోనకల్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం సర్పంచి జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ భట్టి విక్రమార్కకు శాలువా కప్పి సత్కరించారు.

# నిర్మల్ జిల్లా పోలీసుల ఉక్కుపాదం: గంజాయి విక్రేత అరెస్ట్..







### విద్వేషాల ఫేక్ అకౌంట్లు డిలీట్

నిర్మల్ ఏప్రిల్ 9: (నిర్మల్ జిల్లా ప్రతినిధి: నిజం చెపుతాం):
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నిర్మూలనపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఒకే రోజు నిర్వహించిన రెండు వేర్వేరు కార్యకలాపాల్లో అక్రమ గంజాయి విక్రేతను పట్టుకోవడంతో పాటు సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొడుతున్న నకిలీ ఖాతాలను తొలగించి శాంతికి విఘాతం కలిగించే శక్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది.
పండ్ల వ్యాపారం ముసుగులో గంజాయి విక్రయిస్తున్న ఒక నిందితుడిని పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిర్మల్ పట్టణానికి చెందిన ఈ వ్యక్తి తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే దురాశతో మహారాష్ట్రలోని భోకర్ ప్రాంతం నుండి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందింది. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పీ సాయి కిరణ్ ఆధ్వర్యంలో నారాయణ థియేటర్ వద్ద పోలీసులు దాడి నిర్వహించారు. పట్టుబడే సమయంలో నిందితుడు తనను తాను బ్లేడ్లతో గాయపరుచుకుంటూ తల గోడకు బాదుకుంటూ పోలీసులను భయపెట్టేందుకు విఫల ప్రయత్నం చేశాడు. నిందితుడి నుండి ఒక కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్న టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లాలో అమలవుతున్న గాంజా గస్తీ కార్యక్రమంలో భాగంగా ఈ అరెస్ట్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు.
మరోవైపు భైంసా పట్టణ ప్రాంతంలో మతపరమైన ఉద్రిక్తతలు పెంచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న శక్తులపై ఎస్పీ కఠినంగా స్పందించారు. నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలను సృష్టించి మార్ఫ్ చేసిన వీడియోలు ఇతర వర్గాలను కించపరిచేలా ప్రచారం చేస్తున్నట్లు గుర్తించిన సాంకేతిక విభాగం వెంటనే రంగంలోకి దిగింది. ఉద్రిక్తతలకు కారణమవుతున్న రెండు నకిలీ ఖాతాలను శాశ్వతంగా తొలగించి వాటిని నిర్వహిస్తున్న వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ విద్వేషాలు వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ రవాణా లేదా అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు..

లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) దాడులను తీవ్రతరం చేసింది. హెజ్బొల్లా చీఫ్ నయీమ్ ఖాసిం మేనలుడు అలీ యూసఫ్ హర్షీని బీరుట్‌లో హతమార్చినట్లు ఐడీఎఫ్ నేడు ప్రకటించింది. హర్షీ... నయీమ్ ఖాసింకు వ్యక్తిగత కార్యదర్శి కూడా. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజే ఈ దాడి జరగడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ మేరకు 'ఎక్స్'లో ఐడీఎఫ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఖాసిం కార్యాలయ నిర్వహణలో, భద్రత కల్పించడంలో హర్షీ కీలక పాత్ర పోషించాడని, అతడు అత్యంత సన్నిహితుడు, వ్యక్తిగత సలహాదారు అని తెలిపింది. ఈ దాడితో పాటు, లిటాని నదికి దక్షిణంగా ఆయుధాలను తరలించడానికి హెజ్బొల్లా ఉపయోగించే రెండు కీలక క్రాసింగ్‌లతో పాటు, దక్షిణ లెబనాన్‌లో

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తీరుపై ప్రజల ఆగ్రహం

**ప్రెస్ మీట్లు లీడర్ల భజనలేనా ప్రజల గోస పట్టదా ముధోల్ ఎమ్మెల్యేపై మండిపడుతున్న జనం**



ముధోల్ నియోజకవర్గ ఏప్రిల్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ముధోల్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం నాయకుల మెప్పు కోసం ప్రెస్ మీట్లు నిర్వహిస్తున్నారంటూ ఎమ్మెల్యేపై స్థానిక ప్రజలు మరియు బిజెపి కార్యకర్తలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల సమస్యల కంటే సొంత డబ్బా కొట్టుకోవడానికే ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తున్నారని కుబీర్ మండల వాసులు మండిపడుతున్నారు.ముఖ్యంగా కుబీర్ మండలానికి ఇచ్చిన హామీల విషయంలో ప్రజలు ఎమ్మెల్యేను నిలదీస్తున్నారు. పల్సి మండలం ఏర్పాటు చేస్తామని సాక్షాత్తు బాండ్ పేపర్ రాసిచ్చి మరి ప్రజలను నమ్మించారని ఇప్పుడు ఆ బాండ్ పేపర్ ముచ్చట ఏమైందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పదవి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నిండా ముంచారని గుండెగాం బాధితులకు ఆరు నెలల్లో డబ్బులు ఇప్పిస్తామని చెప్పి ఇప్పుడు మౌనం వహించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గంలోని తండాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని ఒక తండాలో బోరు వేసి దాహం తీర్చామని జోరుగా ప్రచారం చేసుకుంటున్న నాయకులకు మిగతా తండాల కష్టాలు కనబడటం లేదా అని వారు నిలదీస్తున్నారు. కుబీర్ మండలంలోని ఒక తండాకు ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేక గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. కుబీర్ వివేకానంద విగ్రహం నుండి బస్టాండ్ వరకు ఉన్న రోడ్డును పూర్తి చేయడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని గెలిచి రెండున్నర ఏళ్లు దాటినా కనీస అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మాజీ ఎమ్మెల్యేలు పదవిలో లేకపోయినా తమకు సాధ్యమైనంత వరకు ప్రజల కోసం పనిచేస్తుంటే అధికారంలో ఉండి కూడా ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుబీర్ మండల బిజెపి కార్యకర్త అవినాష్ వంటి వారి పట్ల వివక్ష చూపిస్తున్నారని ఎన్నికల ముందు ఇంటింటికీ తిరిగి ఇచ్చిన మాటలను గుర్తు తెచ్చుకోవాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రెస్ మీట్లు పక్కన పెట్టి ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ముధోల్ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

యాదగిరిగుట్ట,ఏప్రిల్ 9 (నిజంచెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందించగా అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహమూర్తి కమిషనర్‌కు స్వామివారి ప్రసాదం అందజేశారు.



# ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాల పెంపు అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశం**



నిర్మల్: ఏప్రిల్ 9:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న నామినల్ మస్టర్ రోల్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎన్ఎంఆర్ వేజెస్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా 2024 25 సంవత్సరానికి 15 శాతం 2025 26 సంవత్సరానికి 10 శాతం 2026 27 సంవత్సరానికి 5 శాతం వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు కార్మికులకు పెరిగిన వేతనాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రాజలింగు సిపిఓ జీవరత్నం డిఆర్డిఓ విజయలక్ష్మి జెడ్పి సీఈవో శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారుప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుంచి అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి కలెక్టర్లు ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు రోడ్డు భద్రతపై గ్రామ స్థాయి నుంచి అవగాహన కల్పించాలని సూచించారు జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ 13వ తేదీన గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి సరిచేయాలని ఆదేశించారు వారం రోజుల పాటు విద్యార్థుల ర్యాలీలు వాహన చోదకులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ పోలీస్ శాఖ సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సిపిఓ జీవరత్నం డిపిఓ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు కంటి పరీక్ష

**-యాప్ లో సాంకేతిక సమస్యతో వందలాది మంది పనులకు దూరం**

**- కొత్తగా ఐరిస్ విధానంలో హాజరు నమోదు తో ఇళ్లకే పరిమితమైతున్న పేదలు**





యాదగిరిగుట్ట,ఏప్రిల్ 9(నిజంచెపుతాం) ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఐరిస్ విధానం కష్టజీవులకు చుక్కలు చూపిస్తుంది. ఐరిస్ నమోదవ్వని కారణంగా యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా వందలాది మంది కూలీలు ఇళ్లకు పరిమితం అవుతున్నారు. యాప్ లో సాంకేతిక సమస్యతో పనులకు దూరం చేయడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యాదగిరిగుట్ట మండలంలో సాదువెల్లి గ్రామాల్లో 'నిజం ప్రతినిధి' పర్యటించినప్పుడు ఉపాధి కూలీల వేతలు వెలుగు చూశాయి. రోజు ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలు ఐరిస్ నమోదవానికి కారణంగా కొద్ది గంటల్లోనే ఇళ్లకు తిరుగు ముఖం పడుతున్నారు. క్షేత్ర సాయి సిబ్బంది అనేక ప్రయత్నాలు చేస్తున్న హాజరైన వారిలో30-40% మంది యాప్ లో నమోదు కావడం లేదు. డేటా తో సరిపోలడం లేదని (మిస్ మ్యాచింగ్ )యాప్ సూచిస్తుంది. ఐరిస్ నమోదు కాని కూలీలకు ఉపాధి ప్రశ్నార్థకంగా మారింది.

ఈ కేవైసీ చేయించిన ఎందుకిలా?

౧ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలపై శ్రామికుల వివరాలతో ఉపాధి సిబ్బంది ఈ కేవైసీ చేయించారు. ఆధార్ కార్డు వాటి వివరాలతోపాటు శ్రామికుల ఫోటోలు తీసే యాప్ లో అప్ లోడ్ చేశారు.

ఌ ఈ కేవైసీ డేటా ఆధారంగా పని ప్రదేశంలో కూలీల ఐరిస్ తీసుకుంటున్నారు.ఏ శ్రామికుల వివరాలతో సిబ్బంది ఈ కేవైసీ చేయించారో. అదే శ్రామికుల ఐరిస్ మిస్ మ్యాచ్ కావడమే ప్రస్తుతం చర్చనీయంశమవుతుంది.

పనికంటే నిరీక్షణే ఎక్కువ.. దుబ్బాసి శ్రీరాములు ఉపాధి శ్రామికుడు సాధువెల్లి

అనేక ఏళ్లుగా ఉపాధి హామీ పనులకు వెళుతున్నాను పనికంటే నిరీక్షణే ఎక్కువ అవుతుంది.ఐరిస్ నమోదు నమోదవడం లేదని పనులకు దూరం చేస్తే ఎలా బ్రతకాలి?యాప్ లో తలెత్తే సమస్యలకు మమ్మల్ని బాధ్యులను చేస్తే ఎలా? సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

సాంకేతిక సమస్యతో ఇబ్బందులు.. గుజ్జుక శ్రీను ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు

ఉపాధి హామీ కూలీల హాజరు నమోదులో సర్వర్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, కూలీలు గంటల తరబడి వేచి ఉండి ఇంటి బాట పడుతున్నారని,దీంతో కూలీల హాజరు తక్కువగా నమోదయ్యి కూలీలకు పని కల్పించలేకపోతున్నామని,ఉన్నతాధికారులు స్పందించి ఐరిస్ విధానానికి బదులు, బయోమెట్రిక్ ద్వారా హాజరు విధానాన్ని తీసుకువస్తే ఉపాధి హామీ సిబ్బందికి ఇబ్బందులు తప్పి, కూలీల సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే జయంతిని పండుగలా నిర్వహించాలి: ఎంబడి చంద్రశేఖర్ పిలుపు



నిర్మల్: ఏప్రిల్ 9: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ):సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ధ్రువతార మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఈనెల 11వ తేదీన జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటేలా నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ కోరారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. కుల వివక్ష లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా, మహిళా విద్యే ఆయుధంగా పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం నిరంతరం శ్రమించిన పూలే ఆశయాలను ఊరూరా చాటి చెప్పాలని, ఆయన వేసిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ జయంతి ఉత్సవాల్లో జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి వాడ నుంచి ప్రజలు స్వచ్ఛందంగా కదిలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక న్యాయం కోసం గళమెత్తాలని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.

# హార్మూజ్ జలసంధి నుంచి వెనక్కి మరలుతున్న నౌకలు

ఇరాన్, అమెరికా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో మొదట ఇరాన్ హార్మూజ్ జలసంధిని తెరిచింది. కానీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారియి. హార్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనితో జలసంధిని దాటేందుకు వచ్చిన నౌకలు తిరుగుముఖం పట్టాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.అమెరికా, ఇరాన్ దేశాలు కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత పలు నౌకలు హార్మూజ్ జలసంధిని దాటాయి. గ్రీక్‌కు చెందిన బల్క్ క్యారియర్ 'ఎన్‌జే ఎర్త్', లైబీరియా జెండా కలిగిన 'డేటోనా బీచ్' అనే రెండు నౌకలు ఈ జలసంధిని దాటాయి. అదే సమయంలో 'ఏయూఆర్ఓయూఆర్ఏ' నౌక ఈ జలసంధిని దాటేందుకు

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- ఫీజు బకాయిలపైహాైకోర్టు తీర్పు సరికాదు.**

**- పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం.**

**- ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు.**

**- భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు లావుడియ రాజు**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఏప్రిల్ 09(నిజం చెపుతాం)ఫీజు బకాయిలపైహాైకోర్టు తీర్పు పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం జరుగుతుందని,ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదాని,భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు లావుడియ రాజు అన్నారు,గురువారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది, స్థానికంగా ఎమ్మెల్యే అందుబాటు లేకపోవడంతో క్యాంపు కార్యాలయం గేటుకి వినతిపత్రం ఇచ్చి నిరసన చేయడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు లావుడియ రాజు రాజు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8500 కోట్ల స్కాలర్షిప్ ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నాయి,ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా స్కాలర్షిప్లు విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకు దూరం చేస్తున్న పరిస్థితి ఉన్నది, గుళ్ళు గోపురాలకు మహా నగరాలకు నిర్మించడానికి, ఉప ఎన్నికల కోసం రాత్రికి రాత్రి వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకోడానికి బడ్జెట్ కేటాయించడం లేదు,హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడలిపెట్టని హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది, ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు.అణాగారిన వర్గాలు నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ, బి.సి.మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారని వారిని ఈ తీర్పు వల్లన మరింత వేధింపులు గురి అవుతారని ఎస్ఎఫ్ఐ పేర్కొంది,రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థుల సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని,దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు,ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది,హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చాలా చేయాలని,ప్రభుత్వానికి తక్షణమే ఫీజుల విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.గడుస్తున్న కనీసం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని,కేంద్రానికి చుట్టుముట్టు నిన్న మండలాలు భువనగిరి,బీబీనగర్,వలిగొండ,ఆలేరు,ఆత్మకూరు,మోటకొండూరు,బొమ్మలరామారం,తుర్కపల్లి మండలాల నుంచి విద్యార్థులు చదువుకోవడానికి జిల్లా కేంద్రానికి వస్తుంటారు, జిల్లా కేంద్రానికి 5000 మంది విద్యార్థులు ప్రైవేటు కళాశాలలో చదువుతున్న పరిస్థితి ఉంది,భువనగిరిలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల,ఏడెడ్ కళాశాల ఉంది.ఈ కళాశాలను ప్రభుత్వమే తన ఆధీనంలో తీసుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తుందని,ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యత వహించాల్సిన సమయంలో,కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలకు బహిరంగంగా మద్దతు తెలపడం అత్యంత ఆందోళనకరమని పేర్కొంది.విద్యాశాఖపై పూర్తి బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు తగిన నిధులు కేటాయించకుండా,ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకుండా,మౌలిక వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది.అదే సమయంలో ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు భారీ ప్రకటనలతో విద్యార్థులను ఆకర్షించేందుకు పోటీ పడుతుండగా ప్రభుత్వం నిశ్చేష్టంగా ఉండటం దురదృష్టకరమని తెలిపింది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ టీజర్ రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయాలని భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని,లేనియెడల స్థానిక అధికారులను గ్రామాల్లో తెలియకుండా ఎస్ఎఫ్ఐ అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ల రాహుల్ తీగుళ్ల శ్రీనివాస్ దరావత్ జగన్నాథ్ పుట్టల ఉదయ్ జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్,బుగ్గ ఉదయ్,మైసూర్ల నరేందర్ దాసరి ప్రకాష్,ప్రవీణ్,రోహిత్,ఉదయ్,చరణ్,శివ,అరవింద్,శివ,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబావి గ్రామంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం



మోటకొండూరు: ఏప్రిల్ 09(నిజం చెపుతాం) ఖమోటకొండూరు మండల పరిధిలోని పెద్దబావి (చాకంపల్లి) గ్రామానికి నూతనంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల సేవాదళ్ అధ్యక్షుడు, ఆలేరు యువజన కాంగ్రెస్ నాయకుడు జల్తార్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్దబావి గ్రామ రైతుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయడం ద్వారా రైతుల ఇబ్బందులను తొలగించారని తెలిపారు. ఇందుకు ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డులు, వడ్ల కొనుగోలు కేంద్రాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఐకేపీ కేంద్రం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి, అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో కేంద్రాన్ని మంజూరు చేయించారని తెలిపారు. ఈ విషయానికి సంబంధం లేని సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు తమకే క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేయడం సరికాదని విమర్శించారు. ఈ విషయం గ్రామస్తులకు కూడా తెలుసని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో పెద్దబావి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి మల్లారెడ్డి, సిద్దులు యాదవ్,సత్తిరెడ్డి, చంద్రారెడ్డి,శ్రీను,రామ్, తిరుమలరెడ్డి,రమేష్,యాదిరెడ్డి, ప్రశాంత్ యాదవ్ తదితర గ్రామ నాయకులు,రైతులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్ల తొలగింపుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊపిరి.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో శాశ్వత పరిష్కారం

### కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు బింగి రేణుక



వేములవాడ ఏప్రిల్ 9 ( నిజంచెపుతాం )వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్ భీమేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రమాదకరంగా వెళ్లిన విద్యుత్ వైర్లు కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊరట లభించింది.. లబ్ధిదారురాలు బింగి రేణుకకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పైనుండి విద్యుత్ లైన్ వెళ్లడంతో పనులు నిలిచిపోయాయి. సమస్య పరిష్కారం కోసం రేణుక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్, టీఎస్ ఎన్‌పీడీసీఎల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు. గురువారం టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రమాదకర విద్యుత్ లైన్‌ను తొలగించడంతో ఇంటి నిర్మాణానికి ఉన్న అడ్డంకి తొలగిపోయింది. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో లబ్ధిదారురాలు రేణుక ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, వార్డు కౌన్సిలర్ సంగీత– శ్రీకాంత్ కు బింగి రేణుక కృతజ్ఞతలు తెలిపారు...

# గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### నీళ్లు వచ్చిన రోజు పండగ... ఆ రోజు తీసుకొచ్చిన నేత ఆది శ్రీనివాస్



వేములవాడ ఏప్రిల్ 9 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులో గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ–––ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూరదృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కడారి తిరుపతి సంధ్య.అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరీ నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి లో వేములవాడ టీచర్‌కు గుర్తింపు భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్

### భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ (టి ఎల్ ఎం) పోటీల్లో కె. రాధికకు 2వ స్థానం

### పరమాణు నిర్మాణం నమూనాకు దక్కిన అరుదైన గౌరవం

### పాఠశాలలో ఘనంగా సత్కరించిన ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది



వేములవాడ ఏప్రిల్ 9 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని స్థానిక (పీఎం శ్రీ. జెడ్. పి. ఎచ్. ఎస్ ) బాలికల. ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కె. రాధిక కు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ( టి. ఎల్. ఏం ) బోధనా సామగ్రి.తయారీ పోటీల్లో ఆమె రూపొందించిన. (పరమాణు నిర్మాణం) నమూనాకు ద్వితీయ బహుమతి లభించింది.క్లిష్టమైన సైన్స్ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడంలో ఆమె చూపిన సృజనాత్మకతకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి నేతృత్వంలో రాధిక టీచర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.రాధిక కృషిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో ఇటువంటి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూరాధిక సాధించిన ఈ విజయం మన పాఠశాలకే కాకుండా జిల్లాకే గర్వకారణం. ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతతో బోధనను సులభతరం చేస్తే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఈ విజయం విద్యార్థులకు మరియు తోటి ఉపాధ్యాయులకు గొప్ప స్ఫూర్తినిస్తుంది" అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కృష్ణ, వి. బాలరాజు, పి. సత్యనారాయణ, ఏ. సరళ, టి. సరిత, టి. బాబు రాజు, జె. రవీందర్ రావు, ఎన్. స్వాతి, సిహెచ్. అరుంధతి. కె. సుచరిత. పి. వనిత. పి. సవిత. జి. వనిత. ఏ. సునీత.మరియు సిబ్బంది తదితరులు పాల్గొని రాధిక కు అభినందనలు తెలియజేశారు.

# మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి పది సంవత్సరాలు (10) జైలు శిక్ష.

### నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీమహేష్ బి. గితే.



వేములవాడ ఏప్రిల్ 9 ( నిజంచెపుతాం )మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన (పోక్సో) కేసులో నిందుతుడీకి పది సంవత్సరాలు జైలు,5000/– రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.కేసు వివరాలు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ అమ్మాయినుూ2) ఎదురుగట్ల అజయ్ ం/శీ ఎల్లయ్య, 27ఎతీం, తీ/శీ అంబేద్కర్ నగర్,వేములవాడ అతను ూ1 అయిన గౌరవేణి నాగరాజు(జువేనైల్ ) కలిసి కిడ్నప్ చేసి బలవంతపు వేధింపులకు పాల్పడగా విక్టిమ్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసిన అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు తీర్పు.కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, ఏఎం కనిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 18 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ గారు వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ూ2.ఎదురుగట్ల అజయ్ కు పది సంవత్సరాల జైలుతో పాటు 5000/– రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇట్టి కేసులో ూ1 అయినటువంటి గౌరవేణి నాగరాజు(జువేనైల్) కావడంతో అతనిపై కేసు జువినల్ కోర్టులో నడుస్తున్నది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారుఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ, ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

# కార్మిక వర్గం, కష్టజీవుల హక్కుల దినోత్సవం"మేడే"కార్యక్రమం విజయవంతం చేయండి

### ప్రపంచ కార్మిక దినోత్సవం"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురి జాల శ్రీధర్ పిలుపు.



వేములవాడ ఏప్రిల్ 9 ( నిజంచెపుతాం )ఈరోజు బోయిన్పల్లి మండలం నీలో జ్ పల్లి గ్రామంలో హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం 140,వ, "మే డే"కార్యక్రమం , బోయినపల్లి మండల కేంద్రములో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈరోజు,నీలోజ్ పల్లి లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు కనీస హక్కులు ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని ఆ పోరాటంలో ఎంతో మంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం జరిగిందని ఆ పోరాటంలో అమరులైనటువంటి వారి త్యాగాల గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం, కష్టజీవులు అందరూ మే 1వ తేదీన కార్మికుల హక్కుల పోరాట దినోత్సవం,మండల కేంద్రములో జరిగే,"మే డే"కార్యక్రమానికి మండలంలో ఉన

# నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, చెరువుల పునరుద్ధరణతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, ఏప్రిల్ 09: (నిజం న్యూస్ ) నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, చెరువుల పునరుద్ధరణతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గురువారం జలధార – నీటి భద్రత కార్యక్రమంలో భాగంగా కోసిగి మండలం డి.బెలగల్ గ్రామంలోని చెక్ డ్యామ్‌ను, నాగమ్మ చెరువును జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డి.బెలగల్ గ్రామంలోని చెక్ డ్యామ్‌ను, నాగమ్మ చెరువులను నీటితో నింపేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. వాగులు, వంకలలో ఉన్న అడ్డంకులు తొలగించి చెరువుల్లో నీరు చేరేలా చూడాలన్నారు. తద్వారా భూగర్భ జల మట్టం పెంపుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా కెనాల్ లలో ఉన్న నీరు, ఎల్ ఎల్ సీ, చెరువులకు అనుసంధానం తదితర వివరాలను పరిశీలించి నీటి నిల్వ సామర్థ్యం వంద శాతం పెంచేలా యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నారు. ఫీడర్ కెనాల్స్ పరిస్థితి, వాటి సామర్థ్యం, జంగిల్ క్లియరెన్స్, బండ్స్ రిపేర్ వంటి అంశాలపై కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో చర్చించి, మరమ్మతుల కోసం ఎస్టిమేట్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కోసిగి మండలంలోని చెరువులు, కుంటలు చాలా కాలంగా ఎండిపోయి లేదా పూడిక పేరుకుపోయి ఉన్నాయన్నారు. మిగతా మండలాలతో పోలిస్తే కోసిగి లో భూగర్భ జల మట్టం 29 మీటర్ల లోతులో ఉందన్నారు. పక్కనే ఉన్న పెద్దకడబూరులో ఇది కేవలం 2 మీటర్లే ఉందన్నారు. జిల్లా సగటు 6.6 మీటర్లుగా ఉంటే, దాన్ని 4 మీటర్ల లోపుకు తీసుకురావడమే లక్ష్యం అన్నారు. డ్వామా, ఇరిగేషన్, అగ్రికల్చర్ మరియు పంచాయతీ రాజ్ విభాగాల సమన్వయంతో యాక్షన్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం కింద పనులను సరైన ప్రదేశాల్లో చేపట్టి భూగర్భ జలాలను పెంచడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో 246 ఎం ఐ ట్యాంకులు ఉన్నాయని, అదృష్టవశాత్తూ ఈసారి వర్షాల వల్ల సుమారు 75 శాతం కంటే ఎక్కువ నిండాయన్నారు. కేవలం వర్షాలపైనే ఆధారపడకుండా, వాగులు వంకలు క్లియర్ చేసి చిన్న చిన్న కుంటలను కూడా నింపగలిగితే, జిల్లాలో సాగు కోసం ఆధారపడిన బోరు బావులన్నీ తిరిగి పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి మొదట గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ చేయడంపై దృష్టి పెట్టామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, కోసిగి తహసిల్దార్ వేణుగోపాల్ శర్మ,ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా వంటగ్యాస్ సిలిండర్లు సరఫరా చెయ్యాలి

### జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.

కాకినాడ, ఏప్రిల్ 9 (నిజం ప్రతినిధి):జిల్లాలో వినియోగదారులకు జాప్యం లేకుండా వంటగ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎల్పీజి డీలర్లను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి వివిధ ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితులు, వినియోగదారులకు అందుతున్న సేవలు, సరఫరాలో సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ఎల్పీజీ గ్యాస్ బుకింగ్ చేసిన వినియోగదారులకు నిర్దిష్ట కాలవ్యవధిలో సిలిండర్లు డెలివరీ చేయాలని ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ బుకింగ్ లో ఓటిపి రాని డెలివరీలను నిలిపివేయాలని జేసీ సూచించారు. ముఖ్యంగా అయా గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు ఇప్పటికే పంపిణీ చేయాల్సిన గ్యాస్ సిలిండర్లను తక్షణమే సరఫరా చేయాలని ఆదేశించారు. సిలిండర్ల లోడు అన్ని ఏజెన్సీలకు సమానంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రాధాన్యత క్రమంలో డెలివరీలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వలస కూలీలకు మాత్రమే ఐదు కేజీల ఎల్పీజీ సిలిండర్లు పంపిణీ చేయాలని, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర ప్రాధాన్యత సంస్థలకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు డెలివరీ అయ్యేలా చూడాలని జేసీ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, ఏఎస్వో లక్ష్మి ప్రసన్న దేవి, సీఎస్డీటీలు, ఆయా ఎల్పీజీ గ్యాస్ డీలర్స్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# దాహార్తి తీర్చేందుకు అంబలి కేంద్రం ఏర్పాటు

**వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్,**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 09 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సౌజన్యంతో అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గురువారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఈ అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు.మండుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వివిధ పనుల నిమిత్తం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ అంబలి కేంద్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఇట్టి అంబలి కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల తిరుపతయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, కదిలే రాములు, క్యాంపు కార్యాలయం సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 09 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి హాల్లో జిల్లా కలెక్టర్ భూభారతి పెండింగ్ అప్లికేషన్లు సహా సాదాబైనామ అప్లికేషన్ల అంశంపై అన్ని మండలాలు తహసిల్దార్లు ఇతర రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ ఫైల్స్ ను కలెక్టర్ లాగిన్ కు పంపడంతో పాటు వాటి యొక్క ఫిజికల్ ఫైల్స్ కూడా పంపాలని సూచించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను జీ ఓ 76, 77 ప్రకారం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించి అన్ని మండలాల్లో తహసిల్దార్ ల వద్ద ప్రత్యేకంగా జాబితా సిద్ధం చేసి ఉంచుకోవాలని చెప్పారు.అదేవిధంగా త్వరలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియలో భాగంగా తహసీల్దార్లు తమ సీఎంఎంఎస్ లాగిన్ లో హెచ్ ఎల్ బి లను ( హౌస్ లిస్టింగ్ బ్లాక్ ) క్రియేట్ చేయడం మొదలుపెట్టాలన్నారు. చిన్న గ్రామాలను గుర్తించి వాటిని త్వరగా హెచ్ ఎల్ బిలు క్రియేట్ చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, అన్ని మండలాల తహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 09 (నిజం చెపుతాం)జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు కావడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 239 ప్రకారం 2022 లో జారీచేసిన అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఏప్రిల్ 30 తో ముగుస్తున్నందున మే, 1వ తేదీ నుండి 2 సంవత్సరాల కాల పరిమితితో కూడిన కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కావున జర్నలిస్టులు తేది: 12-4-2026 లోపు తప్పులు లేకుండా అన్ని ధృపత్రాలతో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు.తేది: 12-4-2026 సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను మాత్రమే మొదటి అక్రిడేషన్ జాబితా కింద పరిగణనలోకి తీసుకొని జిల్లా కమిటీ ద్వారా పరిశీలన చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడును.నిర్ణీత గడువు తర్వాత దరఖాస్తు చేసుకున్న వారిని రెండవ జాబితాలో పరిశీలించబడునని తెలియజేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం.





**-కొత్తపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు.**

**-రోడ్డు భద్రతే ప్రాణానికి రక్షణ.**

**-హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి.**

**-అరైవ్ అలైవ్ కార్యక్రమంతో ప్రమాదాల నివారణ.**

**-కొత్తపేటలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ.**

**-కొత్తపేటను మత్తుపదార్థాల రహిత గ్రామంగా చెయ్యాలి.**

**-జిల్లా ఎస్పి డా.శబరిష్.**

బయ్యారం:ఏప్రిల్.09.(నిజం చెపుతాం)సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు.గురువారం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట పంచాయతీలో ప్రధాన ఏరియాలతో 24 సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యడం పట్ల సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ను అభినందించారు.సీసీ కెమెరాలతో అసాంఘీక శక్తులను, అరాచకాలను అరికట్టడంతో పాటు చోరీలను అరికట్టవచ్చన్నారు.ఒక సీసీకెమెరా 100 మంది పోలీసులతో సమానమని మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో సీసీటీవీలు ఏర్పాటుచేసుకొని శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు భాగస్వామ్యన్ని అందించాలని సూచించారు.కొత్తపేట గ్రామాన్ని మత్తు పదార్థాల రహిత గ్రామంగా సర్పంచ్ తీర్చిదిద్దుతామని మాట ఇచ్చారని అందుకు పోలీస్ శాఖ నుండి సహాయసహకారాలు అందిస్తామన్నారు.

అరైవ్ అలైవ్ కార్యక్రమం గురించి డా.శబరిష్ కొత్తపేట గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు చేశారు..ఈ సందర్భంగా హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ..రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ పెట్టుకోవాలని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పి తెలిపారు.ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వాలనే భావనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను అత్యంత సీరియస్ గా తీసుకోవాలని సూచించారు.అయితే అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రారంభమైన తర్వాత మరణాల రేటు సుమారు 20 శాతం తగ్గిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు చాలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 7500 మందికి పైగా ప్రజలను చైతన్యవంతం చేశామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు.పోలీసులు ప్రజల భద్రత కోసం పనిచేస్తున్నారని, అందరూ పోలీసులకు సహకరించలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రావి విరభద్రరావు,గార్ల ఎస్ఐ సాయికుమార్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పై కి వివాహ శుభలేఖ అందించిన కాంగ్రెస్ నాయకులు



నవాబు పేట ఏప్రిల్ 9, (నిజం చెపుతాం)పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుమార్తె మేఘన రెడ్డి వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు నవాబుపేట్ ఎస్సై విక్రమ్ ని వివాహ మహోత్సవానికి ఆహ్వానించిన చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాము. రాజేందర్ రెడ్డి. చౌడాపూర్ గ్రామ సర్పంచ్ నవీన్. సత్యకుమార్. మణికంఠ ఆహ్వానించరు

# సంసద్ ఖేల్ మహోత్సవం



నవాబ్ పేట ఎప్రిల్ 9, (నిజం చెపుతాం)భారత దేశపు అతి పెద్ద క్రీడా వేదుక ఘనంగా నవపేట్ మండల కేంద్రంలో ప్రారంభం చేసిన సంసద్ ఖేల్ మహోత్సవంలో జడ్చర్ల సంసత్ ఖేల్ ఇన్చార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మరియు నవబ్ పేట్ ఎంపీడీవో జయరాం నాయక్ ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హఠాహత్సంగా ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఈ కార్యక్రమాన్ని పై చూపుతున్నటువంటి ఆసక్తి చాలా విశేషమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు డీకే అర్జున్ రెడ్డి యన్మంగండ్ల సర్పంచ్ రంజిత్ గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, మండల ఎపి ఓ బద్రి నాయక్, కోశాధికారి రవి, ఆవుల శేఖర్, బిజెపి వార్డు నెంబర్లు డిప్యూటీ సర్పంచులు యువ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు, పిటి ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# అంగన్వాడీ బలోపేతమే లక్ష్యం -- టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ





**మంత్రి సీతక్క**

**ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం -- 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రకటన**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 09(నిజం న్యూస్ )జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ అధ్యక్షతన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ప్రారంభించి, 1,368 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 37 వేల మందికి ఈ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు.

త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. టీచర్లు, ఆయాల జీతాల పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అంగన్వాడీ సిబ్బందికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్, వార్డు కౌన్సిలర్లు, జిల్లా మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి క్రీడా మహోత్సవం



జడ్చర్ల ఏప్రిల్ 9, (నిజం చెపుతాం)భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదికగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి క్రీడా మహోత్సవం పాలమూరు పార్లమెంట్ పరిధిలో ఘనంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని బి.ఆర్.ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో క్రికెట్ మరియు వాలీబాల్ పోటీలు ఉత్సాహంగాప్రారంభమయ్యాయి.ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు.ప్రధానమంత్రి క్రీడా మహోత్సవం యువతకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికగా నిలుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారుఈ కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, పట్టణ కార్యదర్శి వెంకట్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల కృష్ణయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బుక్క నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగల శ్రీకాంత్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, సమూల నాగరాజు,నరేష్, జిమ్ వెంకట్ బొట్టు శీను, మధు, గౌరీ శంకర్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం 2026 జడ్చర్ల మండల అర్బన్ లో మహబూబ్నగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ 6 శారదాబాయి పిడి పి టి సి స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధూమర్ల నిరంజన్ గారు జడ్చర్ల మండల సీనియర్ వేమ ఉపాధ్యాయుడు రామ్ కళ్యాణ్ జి వడన్న ఆనంద్ మోహిని రాములు గారు రవి నాయక్ విజయ్ సందీప్ ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవం లో పాల్గొనడం జరిగింది

అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పాడి గేదెల పథకానికి గడువు పొడిగింపు

**-- ఏప్రిల్ 16 వరకు దరఖాస్తులు**




మహబూబాబాద్, ఏప్రిల్ 09:జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న పాడి గేదెల పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఈ నెల 16వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ అధికారులు తెలిపారు.

2025-26 సంవత్సరానికి సంబంధించి మొదటగా నిర్ణయించిన గడువు ఏప్రిల్ 8తో ముగియగా, అర్హులైన అభ్యర్థులకు మరింత అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం గడువును పొడిగించింది. ఈ విషయాన్ని కార్యనిర్వాహక సంచాలకులు కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ పథకానికి అర్హులైన షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు తమ కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, వికలాంగులైతే సదరం సర్టిఫికేట్, అలాగే కనీసం 0.10 గుంటల పట్టాదారు పాస్‌బుక్ వంటి పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించిన తర్వాత, సంబంధిత పత్రాల హార్డ్ కాపీలను గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయం లేదా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయానికి అందజేయాలి.

ఈ పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు రెండు పాడి గేదెలను అందజేస్తారని అధికారులు తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# సౌకర్యాలు నిల్, టోల్ వసూలు ఫుల్

**జాతీయ రహదారి పేరుతో టోల్ ప్లాజా, కానీ రహదారి ఎక్కడ.**

**కార్ షార్ట్ సర్క్యూట్ అయితే ఫైల్ సేఫ్టీ లేని ప్లాజా, టోల్ ఎందుకు.**

**సక్రమంగా లేని రహదారి కి టోల్ పేరుతో దర్జాగా వసూళ్లు.**

**రహదారి సమసయ్యే, కాదు అత్యవసర సేవలు నిల్.**

**జాతీయ రోడ్డు ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ కుమ్మక్కుతోనే మేడిపల్లి, ప్లాజా.**

**నిబంధనలు,రోడ్డు సదుపాయం లేని టోల్ అవసరం లేదు. జిల్లా ప్రజలు.**



భూపాలపల్లి, మహాదేవపూర్: ఏప్రిల్ 9 (నిజం న్యూస్) జాతీయ రహదారి టోల్ ప్లాజా అంటే స్వచ్ఛమైన, వేగవంతమైన ప్రయాణం, టూల్ ప్లాజా పరిధిలో వాహనదారులకు సంబంధించి, మౌలిక వసతుల కల్పన, అందమైన పచ్చదనం, తో జాతీయ రహదారిపై టోల్ ప్లాజాలను, నిర్మించి వాహనాల నుండి టాక్స్ వసూలు వసూలు చేయడం జరుగుతుంది. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం, బస్వాపూర్ గ్రామం మేడిపల్లి టోల్ ప్లాజా, వీటన్నిటికీ విరుద్ధం, కేవలం వాహనాల నుండి, టోల్ టాక్స్ వసూల్ చేయడమే లక్ష్యంతో, సంపూర్ణమైన రహదారి సదుపాయం, మౌలిక వసతులతో పాటు అత్యవసర సేవలు లాంటివి, అందించకుండా, జాతీయ రోడ్డు ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ తో కుమ్మక్క అయి, శాఖ అంతర్గత ఒప్పందంతో, వసూళ్ల పరంపరను కొనసాగిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోనే 353, సి, జాతీయ రహదారిపై నిర్మించబడ్డ ఏకైక మేడిపల్లి టోల్గేట్ అని, చెప్పడంలో అనేక సాక్షాలు దర్శనమివ్వడం జరుగుతుంది.

### జాతీయ రహదారి పేరుతో టోల్ ప్లాజా, కానీ రహదారి ఎక్కడ.

జాతీయ రహదారి 353 సి అని పేరు పెట్టి టోల్ ప్లాజా ను ఏర్పాటు చేసి వసూళ్లు చేయడం జరుగుతుంది. కానీ టోల్ ప్లాజా పరిధిలోని, 33.73 కిలోమీటర్ల దూరం నాణ్యమైన రోడ్డు, ఉందా అనేది జాతీయ రహదారి శాఖ కు ప్రశ్నిస్తున్నారు జిల్లావాసులు, అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి, వయా మహాదేవపూర్ పక్క రాష్ట్రం మహారాష్ట్ర అంతర్రాష్ట్ర వంతెన వరకు 50 నుండి 70 కిలోమీటర్ల, బీటీ రోడ్డు జాతీయ రహదారిగా పేరు పెట్టడం జరిగింది కానీ, జాతీయ రహదారిగా మార్చి రోడ్డు మరమ్మతు చేసి, నాలుగు లైన్ల హైవే ఏర్పాటు చేశారా, అలాంటిది ఏమీ లేదు, గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన బీటీ రోడ్డుకు, ఒకవైపు మాత్రం, గత పది సంవత్సరాల క్రితం మరమ్మత్తు చేసి జాతీయ హైవేగా నామకరణం చేశారు, సరే జాతీయ హైవే అని చెప్పడం సంతోషం కానీ, అద్భుతమైన రహదారి సౌకర్యం జరుగుతుంది అంటూ వాహనాల నుండి, టోల్ ప్లాజా ను ఏర్పాటు చేసి, వందల రూపాయల వసూళ్ల వెనుక మతలబ్ ఏమిటో, అర్థం కావడం లేదు అంటున్నారు జిల్లా వాసులు. జాతీయ రహదారి అంటే ఇదేనా, టోల్ ప్లాజా ఏర్పాటు, టూల్ టాక్స్ వసూలు చేయడం వెనుక దాగి ఉన్న అంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు జిల్లా వాసులు.

### కార్ షార్ట్ సర్క్యూట్ అయితే ఫైల్ సేఫ్టీ లేని ప్లాజా, టోల్ ఎందుకు.

జాతీయ రహదారి నిర్మాణం తో పాటు టోల్ ప్లాజా ఏర్పాటుచేసి, టోల్ వసూలు చేయడం, అనేది భారత దేశంలోని అతిపెద్ద నెట్వర్క్ కలిగి ఉన్నటువంటి రహదారుల శాఖ, రహదారులు సక్రమంగా నిర్వహించడానికి భారీ ఖర్చవుతుందని, తక్షణ వాటికి మరమ్మత్తు అందించుటకు టోల్ ప్లాజా ఏర్పాటుచేసి, జాతీయ రహదారి మరమ్మత్తు మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కొరకు టోల్ టాక్స్ వసూలు చేయడం జరుగుతుంది. కానీ మేడిపల్లి టోల్ ప్లాజా దీనికి విరుద్ధం. ప్లాజా పరిధిలో పూర్తిగా గుంతలతో రోడ్డు ఉన్నప్పటికీ టోల్ టాక్స్ వసూలు చేస్తుంది కానీ అత్యవసర సేవలను కూడా, ఇక్కడ అమలుకు నోచుకోవడం లేదు, జనవరి 16వ తేదీ, మేడిపల్లి టోల్ ప్లాజా నుండి సుమారు కిలోమీటర్ దూరంలో, వోక్స్ వ్యాగన్" కారు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదానికి గురైంది, భారీ మంటలు చెరలేగుతున్న క్రమంలో చుట్టూ పక్కల ఉన్న స్థానికులు, మంటలను ఆర్పి ప్రయత్నం చేశారు, ఎన్ ఎస్ ఎస్ నిబంధనల ప్రకారం టోల్ ప్లాజా వద్ద, ఫైర్ అండ్ సేఫ్టీ అతి ముఖ్యం అని నిబంధనలు ఉన్నప్పటికీ, మేడిపల్లి టోల్ ప్లాజా వద్ద ఫైర్ అండ్ సేఫ్టీ సదుపాయం లేకపోవడంతో, ప్రయాణికుని కారు పూర్తిగా కాలి బూడిద గా మారిన కొద్దిసేపటికి, స్థానికుల సమాచారంతో ఫైర్ ఇంజన్ వచ్చిందని కానీ టోల్ ప్లాజా వద్ద సంఘటన జరిగిన, వాహనదారునికి జాతీయ రహదారుల శాఖ కు టోల్ టాక్స్ కట్టి ఏలాంటి ఉపయోగం లేకుండా పోయింది. కానీ మేడిపల్లి టోల్ టాక్స్ నిర్వాహకులపై, మౌలిక వసతుల కల్పన విషయంలో కానీ, జాతీయ రహదారి మరమ్మత్తు, వాహనదారులకు నాణ్యమైన రహదారిని అందించడంలో టోల్ ప్లాజా తో పాటు రహదారుల శాఖ ఉన్నత అధికారులు స్పందించకుండా ఉండడం, కేవలం జాతీయ రహదారి పేరుతో, టోల్ టాక్స్ వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు అని అంటున్నారు జిల్లావాసులు.

### జాతీయ రోడ్డు ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ కుమ్మక్కుతోనే మేడిపల్లి, ప్లాజా..

సంవత్సర కాలం నుండి కొనసాగుతున్న బీటీ రోడ్డును వసూళ్ల కొరకే జాతీయ రహదారి అని పేరు పెట్టి, రహదారిపై ప్రయాణం చేసే వాహనాలు టోల్ టాక్స్ కట్టాలని, టోల్ ప్లాజా ను ఏర్పాటు చేసి, కనీస రహదారి సౌకర్యం, లేకున్నప్పటికీ అమాయక వాహనదారుల నుండి ఎన్ ఎస్ ఎస్, నిబంధనలకు విరుద్ధంగా టోల్ టాక్స్ పేరుతో, జాతీయ రోడ్డు ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ, టోల్ ప్లాజా ఏజెన్సీ తో కుమ్మకు అయి వసూళ్లకు పాల్పడుతుందని, బహిరంగంగా చెబుతున్నారు జిల్లా వాసులు. నాణ్యమైన జాతీయ రహదారిని అందించి, టోల్ ప్లాజా ఏర్పాటుచేసి జాతీయ రహదారి తక్షణ నిర్మాణం కొరకు వాహనాల నుండి నిబంధనల ప్రకారం టోల్ చార్జీలు వసూళ్లు చేస్తే ప్రజల్లో కూడా నాణ్యమైన రహదారి సౌకర్యం ఉందని హర్షిస్తారు, కానీ సంవత్సరాల కాలం నుండి కొనసాగుతున్న బీటీ రోడ్డుకు డాంబర్ పోసి, జాతీయ హైవే అని పేరు చెప్పి, వందల రూపాల టోల్ టాక్స్ వసూలు చేస్తూ, ప్రజలకు మోసం చేసి టూల్ ట్యాక్స్ పేరుతో సొమ్ము చేసుకుంటున్న, మేడిపల్లి టోల్ ప్లాజా తమకు వద్దని, తక్షణమే జాతీయ రహదారుల శాఖ మంత్రి మరియు ఉన్నత అధికారులు, చర్యలు తీసుకొని మేడిపల్లి టోల్ ప్లాజా ను మూసివేసి, జాతీయ రహదారి పూర్తిస్థాయి మరమ్మత్తు, నాణ్యమైన రహదారి సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చిన అనంతరం, టోల్ ప్లాజా నిబంధనల ప్రకారం, మరో ఏజెన్సీకి టూల్ నిర్వహణకు అప్పగించాలని, కోరుతున్నారు జిల్లా ప్రజలు మరియు వాహనదారులు....

## ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవం




ఊర్కొండ ఏప్రిల్ 9, (నిజం చెపుతాం) ఊరుకొండ మండల కేంద్రానికి క్రీడలప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎంపీ డీకే అరుణ పాలమూరు జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి హాజరయ్యారు భారత దేశపు అతిపెద్ద క్రీడామహోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలియపరిచారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి ఉరుకొండ సర్పంచ్ మంజుల శ్రీనివాస్ ఉప సర్పంచ్ పోలే రాజుజిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ ఆంజనేయులు మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు పూర్ణదీప్ రెడ్డి గిరిజన మోర్చా అధ్యక్షులు కిరణ్ కుమార్ కిషన్ మోర్చా అధ్యక్షులు వెంకట్రెడ్డి పిటి జగన్ మరియు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది

## హెచ్ఐవి అవగాహన కోసం మహబూబాబాద్‌లో భారీ ర్యాలీ




**జిల్లా వైద్య అధికారి రి డాక్టర్ రవి రాథోడ్**

మహబూబాబాద్, ఏప్రిల్ 09:జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )హెచ్ఐవి/ఎయిడ్స్‌పై సమాజంలో అవగాహన పెంపు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడం, వ్యాధిపై ఉన్న స్టిగ్మాను తగ్గించడం లక్ష్యంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా కోర్టు నుండి ప్రారంభమై ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో కళాకారుల బృందం సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు హెచ్ఐవి నివారణ, సురక్షిత జీవన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, హెచ్ఐవి పట్ల భయం అవసరం లేదని, సమయానికి పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. సమాజంలో ఉన్న అపోహలు, వివక్షను తొలగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్జున్ హెచ్ఐవి నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ ర్యాలీలో నర్సింగ్ విద్యార్థులు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సర్వోదయ యువజన స్వచ్ఛంద సంస్థ సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కారాగారంలో ఖైదీలకు హెచ్ఐవి, టిబి, హెపటైటిస్ వంటి వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహించారు. అలాగే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం కూడా నిర్వహించారు.



## 33వ వార్డులో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి

**-- సీడీపీఓకు వినతిపత్రం**



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 09(నిజం న్యూస్ )మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ, 33వ వార్డు కౌన్సిలర్ మరియు సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సీడీపీఓ శిరీషకు వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ, 33వ వార్డులో అంగన్వాడీ కేంద్రం లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తే పిల్లలకు టీకాలు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం వంటి సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. వెంటనే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన సీడీపీఓ శిరీష, 33వ వార్డులో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలోని ఇతర కేంద్రాలను కూడా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు శ్రావణ్, నీలం వెంకటేశ్వర్లు, గాదం ప్రసాద్ యాదవ్, పడిదల కవిత, ఎండి హలీమా, జలీల్ ఖాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే మొక్కజొన్నల కొనుగోలు సెంటర్లను ప్రారంభించాలి

**ఎం.సి.పి.ఐ (యు) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 9(,నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎం.సి.పి.ఐ (యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నకు ప్రకటించిన క్వింటాల్‌కు ₹2400 మద్దతు ధర (మీస్రా) రైతులకు ఉపశమనంగా ఉన్నప్పటికీ, కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. రైతులు దూరప్రాంతాల నుండి రవాణా సౌకర్యం లేక తిప్పలు పడుతున్నారని పేర్కొన్న రమేష్, తక్షణమే చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కూడా కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మొక్కజొన్న సాగు చేసిన రైతులకు నష్టాలు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

## గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలి..



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గ్యాస్ సరఫరా లో అంతరాయం లేకుండా సమన్వయంతో చర్యలు**

**అడ్డంకులు తొలగిస్తూ పైపులైన్ పనులను వేగవంతం చేయాలి**

**సి.ఎన్.జి స్టేషన్లు, డొమెస్టిక్, ఇండస్ట్రియల్ కనెక్షన్ల విస్తరణపై దృష్టి**

**ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనకు వ్యవస్థ బలోపేతం**

రామగుండం ఏప్రిల్ 9, (నిజం న్యూస్)జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ,గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్యాస్ సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జె. అరుణ శ్రీ,డి.వేణు, డిసిపి రాంరెడ్డిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్యాస్ సరఫరా సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్ గా,అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)వైస్ ఛైర్మన్ గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కమిటీలో జిల్లా అటవీ అధికారి, ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్,మున్సిపల్ కమిషనర్లు,పోలీస్ కమిషనర్,ఐఓసిఎల్ ప్రతినిధి సహా మొత్తం 14 మంది సభ్యులు ఉంటారని తెలిపారు.

ఐఓసిఎల్ ఆధ్వర్యంలో.. జగిత్యాల,పెద్దపల్లి, కరీంనగర్,సిరిసిల్ల జిల్లాల్లో గ్యాస్ ప్రాజెక్ట్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో

సి.ఎన్.జి స్టేషన్లు, డొమెస్టిక్, ఇండస్ట్రియల్, కమర్షియల్ కనెక్షన్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. ప రామగుండంలో 3 సి.ఎన్.జి స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రామగుండం నుంచి, కరీంనగర్ వరకు 50 కిలోమీటర్ల పైపులైన్ పనులు ప్రారంభించగా, అందులో 20 కిలోమీటర్లు పూర్తయ్యాయని, మిగిలిన 30 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

గ్యాస్ పైపుల ఏర్పాటుకు అనుమతులలో ఆలస్యం,రోడ్డు మరమ్మత్తు ఛార్జీలు, పని వేళల పరిమితులు వంటి అడ్డంకులను తొలగించి ప్రాజెక్టును వేగవంతం చేయడం కమిటీ ప్రధాన బాధ్యత అని తెలిపారు. గ్యాస్ సరఫరా, నిల్వలు,పంపిణీ ప్రక్రియలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులకు ఆదేశించారు.

గ్యాస్ సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో.. జెడ్పి సీఈఓ నరేందర్,ఈ ఈ ఆర్ అండ్ బి బావ్ సింగ్,జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్,మనోహర్, జిల్లా అటవీ శాఖ అధికారి,శివయ్య , జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి దూరంగా నాగారం గ్రామం... ఎమ్మెల్యేగా గెలిస్తే మండల కేంద్రంగా తీర్చిదిద్దుతా -- తెలంగాణ శ్రీనివాస్ నాయక్

స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 09 (నిజం న్యూస్)యావత్ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయి వెలివేయబడిన గ్రామంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామం మిగిలిపోయిందని సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.నాగారం గ్రామం ఒకప్పుడు సిరిసంపదలతో కళకళలాడిన గ్రామమని, ఏడు నీటి కుంటలు, ఒక పెద్ద చెరువు, గలగల పారే వట్టే వాగు, వేలాది ఎకరాల పోడు భూములతో అభివృద్ధి చెందిన ప్రాంతమని ఆయన గుర్తు చేశారు. కులమత భేదాలు లేకుండా ఐక్యంగా జీవించిన ఈ గ్రామం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు.నాడు రజాకర్లు గ్రామాన్ని చుట్టుముట్టి ఇళ్లను దగ్ధం చేసిన సమయంలో గ్రామస్తులు ఏకమై పోరాడిన ఘన చరిత్ర నాగారం గ్రామానికి ఉందన్నారు. కర్నాల రాంరెడ్డి, కోటగిరి చంద్రయ్య గౌడ్, జంగ్లీ చంద్రయ్య యాదవ్, జంగిలి సాయిలు యాదవ్, కరకాల నారయ్య, పిచ్చయ్య, చిదురాల లచ్చయ్య వంటి అనేక మంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని తెలిపారు. ఆ కాలం నాటి బురుజులు, గడీలు నేటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచివున్నాయని చెప్పారు.తరువాతి కాలంలో గ్రామ ప్రజలకు విప్లవ భావజాలం ఉందన్న కారణంతో ప్రభుత్వ యంత్రాంగం మరియు నక్సలిజం మధ్య జరిగిన సంఘర్షణల ప్రభావంతో గ్రామం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నదన్నారు. సమస్యలకు పరిష్కారం చదువులో ఉందన్న నమ్మకంతో అనేక మంది యువత విద్యా మార్గం పట్టినా, గ్రామంపై పడిన చెడు ముద్ర మాత్రం చెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవనోపాధి కోసం గ్రామ ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడంతో నాగారం గ్రామం క్రమంగా వెలవెలబోయిందన్నారు.నేటికీ నాగారం ప్రాంతంలోని పోడు రైతులకు భూమి పట్టాలు అందలేదని, వారి బలహీనతను ఆసరాగా చేసుకుని ఇతర గ్రామాల నాయకులు భూమి లేకున్నా పట్టాలు పొందారని ఆరోపించారు. ఇందులో మాజీ ప్రజాప్రతినిధుల పాత్ర కూడా ఉందని విమర్శించారు.నాగారం గ్రామానికి ఎన్నో ప్రముఖులతో అనుబంధం ఉందని, సమితి అధ్యక్షుడిగా గెలిచిన కర్నాల వెంకటరెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అత్తగారి ఊరు ఇదేనని గుర్తు చేశారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి సలహాదారు, కాబోయే రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఈ గ్రామానికి మేనల్లుడు అని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన అనేక మంది త్యాగమూర్తులు ఈ గ్రామానికి చెందినవారని తెలిపారు. దక్షిణ అయోధ్యగా పేరుపొందిన శ్రీరామచంద్ర మూర్తి విగ్రహం చెరువులో మునిగిపోయిన పరిస్థితి, ముత్యాలమ్మ ఆలయం నిర్లక్ష్యానికి గురవడం



బాధాకరమన్నారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా చందాలు సేకరించి నిర్మించిన శివాలయం కూడా రాజకీయ, కుల విభేదాల కారణంగా నిర్లక్ష్యానికి గురవడం దురదృష్టకరమని అన్నారు.నేటికీ గ్రామానికి కనీస మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అయినప్పటికీ గ్రామ ప్రజలు ఆశలు కోల్పోకుండా ఉన్నారని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిస్తే నాగారం గ్రామ రూపురేఖలు మార్చి, దాన్ని మండల కేంద్రంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్మ్డ్ పోలీస్ అధికారులు, సిబ్బంది నివాస భవనాల నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ



రామగుండం ఏప్రిల్ 9, (నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనరేట్ సాయుధ బలగాల అధికారుల, సిబ్బంది క్వార్టర్స్ నూతన భవనాల నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో,సీపీ అధికారులతో కలిసి, పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి,ఎలాంటి లోపాలు లేకుండా.. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు ,ఆర్ ఐ లు శేఖర్, రమేష్ ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష

**ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు**



రామగుండం ఏప్రిల్ 9, (నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..డ్రంక్ ఒ డ్రైవ్ లో దొరికిన (5)గురికి,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 3 గురికి 6,000 రూ.జరిమానా విధించారు.ఒక వ్యక్తి కి రెండవసారి పట్టుబడగా 05 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.సీఐ మాట్లాడుతూ...వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని,నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది.మరియు వాహనానికి సంబంధించిన పత్రములు మరియు టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మరియు రాంగ్ రూట్లో.. వెళ్లరాదని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ తెలియజేయడం జరిగింది.

# తహసిల్ కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు.

**తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్.**

మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 09(నిజం చెపుతాం) తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మంచినీరు అందజేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందువల్ల గ్లూకోజ్ లెవెల్స్ పడిపోకుండా వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ మంచినీరు ఎక్కువగా తాగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో



డిప్యూటీ తహసిల్దార్ ఉప్పుల నరసయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీమొద్దిన్, కంటాయపాలెం సర్పంచ్, ఉప సర్పంచ్, మడిపల్లి సర్పంచ్, జీపీఓ లు, కార్యాలయ సిబ్బంది, కార్యాలయానికి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో.. బి.ఎల్.ఓ లు గా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీ లు

**బి.ఎల్.ఓ లుగా దూర ప్రాంతాలకు పంపడం ద్వారా.. ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది**

రామగుండం ఏప్రిల్ 9, (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గంలో బూతు లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్పీలు 2016 నుంచి,వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి, దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది.ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది.ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది.ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎందుకంటే ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు,అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు



కూడా ఇవ్వడం లేదు. కనుక దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళేందుకు సుముఖంగా లేరు,కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ.. ఇబ్బందులు పెడు తున్నందున,114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, కనుక జిల్లా కలెక్టర్ స్పందించి..దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా,చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.

# ఎన్నికలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వేలేరు మండలం గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి

**(ఆమ్లెట్) ఉప్పరపల్లె లో రేషన్ బియ్యం పంపిణి**

వేలేరు ఏప్రిల్ 9(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం సర్పంచ్ ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు ,వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కి ఆవాస ప్రాంతమైన ఉప్పరపల్లె ప్రజలు వేలేరుకు వచ్చి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బంది పడుతున్నారు కావున బిల్లా యాదగిరి ,వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు సర్పంచ్, వేలేరు మేజర్ గ్రామపంచాయతీ వెంటనే స్పందించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఉప్పరి పల్లె గ్రామంలోని రేషన్ బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం అందించన సర్పంచ్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు మరియు రేషన్



బియ్యం ఊరిలోనే ఇచ్చే విధంగా చర్య తీసుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో ఉప్పరపల్లె నుండి బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తానని, సీసీ రోడ్స్, డ్రైనేజ్ నిర్మాణ పనులు కూడా చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృపా సాగర్ , లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు రాజయ్య, చంద్రమౌగిళి, రాజయ్య, ఉప్పరపల్లె ప్రజలు పాల్గొన్నారు.

# ఏనుగల్లు గ్రామ కార్యదర్శి నీ సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

పర్వత గిరి నిజం న్యూస్ పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఏనుగల్ గ్రామ కార్యదర్శి దోమల రజిత గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ సర్పంచ్ కాంటెస్ట్ అభ్యర్థి శీలం నాగరాజు ఉపసర్పంచ్ కానిగంటి విజయ్ కుమార్ మాజీ ప్యాక్స్ చైర్మెన్ గంధం బాలరాజు మాజీ సర్పంచ్ దమ్మిశెట్టి నర్సింగం మాజీ ఎంపీటీసీ డా. లింగమూర్తి ఆత్మ డైరెక్టర్ బుక్క కుమారస్వామి మాజీ ఉపసర్పంచ్ లు గుండారపు సతీష్ రావు పెండ్లి రమేష్ వార్డ్ మెంబర్లు పూల కుమారస్వామి నల్లపు రంజిత్ రాధిక లింగస్వామి మాజీ వార్డ్ మెంబర్ దోని దేవేందర్ పార్టీ



సీనియర్ నాయకులు తక్కలపల్లీ సంపత్ రావు నల్లపు అనిల్ ఎండీ రహీమ్ నల్లపు అశోక్ సిరుపోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల జేవీఆర్ హార్టికల్చర్ సెంటర్‌లో 100% హెల్మెట్ రూల్

**-- ఎస్పీ డాక్టర్ శబరిష్ ప్రశంసలు**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్, 09(నిజం న్యూస్ )కురవి మండలం మల్యాల గ్రామంలోని జేవీఆర్ హార్టికల్చర్ సెంటర్‌లో ద్విచక్ర వాహనదారులకు 100% హెల్మెట్ వినియోగాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నందుకు జిల్లా ఎస్పీ డా. శబరీష్ అభినందనలు తెలిపారు.ఇన్‌స్టిట్యూట్ హెడ్ ఒ సీనియర్ సైంటిస్ట్ డా. ప్రశాంత్ స్వచ్ఛందంగా తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు.ఈ చర్యతో సిబ్బంది, సందర్శకుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగి, హెల్మెట్ వినియోగం అలవాటుగా మారుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కురవి ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో డా. ప్రశాంత్‌ను



సన్మానించారు. జిల్లాలోని ఇతర సంస్థలు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# గంజాయి సమాచారానికి 5,000 బహుమతి: జిల్లా పోలీసుల పిలుపు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 09(నిజం న్యూస్ )
మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ గంజాయి వినియోగం మరియు అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రజల సహకారం కోరింది. జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న సామాజిక సమస్యగా పేర్కొన్నారు.
గంజాయి సరఫరా లేదా వినియోగంపై



విశ్వసనీయ సమాచారం అందించిన వారికి ₹5,000 వరకు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.సమాచారం ఇవ్వడానికి ప్రత్యేక మొబైల్ నంబర్: 8712656999
జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రజలందరూ బాధ్యతగా ముందుకు రావాలని పోలీసులు కోరారు.

# కల్లూరు గ్రామం -- గాలికుంటు (ఫమిడ్ ) టీకాల కార్యక్రమం విజయవంతం

నేరేడుచర్ల, ఏప్రిల్ 9/నిజం చెపుతాం న్యూస్ :- మండలం నేరేడుచర్ల కల్లూరు గ్రామంలో గాలికుంటు (ఫుట్ మౌత్ డిసైజ్ – ఫమిడ్ ) టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి చలసాని మంజుల – శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో గురువారంఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ఆవులు, గేదెలు మరియు వాటి దూడలకు ఉచితంగా టీకాలు అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది:డా. జె. నరేష్, పశువైద్య అధికారి, పెంచికల్దిన్నె ఎల్ఎస్ఏ -- హుస్సైన్ గోపాలమిత్రులు -- రామయ్య, సైదులు, భుజంగరావు, సాయి కృష్ణ, జి. భాస్కర్, స్వప్నగ్రామ ప్రజాప్రతినిధులు:సర్పంచ్ -- శ్రీమతి చలసాని మంజుల



శ్రీనివాస్ రావు ఉప సర్పంచ్ -- ఉప్పెల్లి మహేష్ బాబుపాల్గొన్న గ్రామస్తులు కొడాలి భాస్కర్ రావు, కొనిజేటి ప్రభాకర్ రావు, కొడాలి రమేష్, బుడిగె ధనుంజయ్, పల్లెపంగు వెంకటమ్మ, దాసరి సీతారాములు, మేకపోతుల పిచ్చయ్య, నాగరాజు, గుడుగుంట్ల వెంకటయ్య , రాపోలు దేవదానం, అనతుల వెంకటేశ్వర్లు, గుడుగుంట్ల బిక్షంమొత్తం టీకాలు ఆవులు -- 24,గేదెలు 190, 214 పశువులకు టీకాలు వేశారు,ఈ టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ ప్రజల సహకారం ప్రశంసనీయమైనది. గ్రామంలోని పశుసంపద ఆరోగ్యాన్ని కాపాడటంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తుంది.

# క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం ఏప్రిల్ 9, (నిజం న్యూస్)రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్ వాడీ టీచర్ స్వర్ణలత ను సస్పెండ్ చేస్తూ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.
రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి నాగ్ల మల్యాల స్వర్ణలత,తనపై అధికారుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ,
దుర్భాషలాడినట్లు ఫిర్యాదులు అందాయని.ఈ ప్రవర్తన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని,తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమని ప్రాథమిక విచారణలో తేలిందని, ఉన్నతాధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి సదరు అంగన్‌వాడీ టీచర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో తెలిపారు.
ఈ సస్పెన్షన్ ఆదేశాలు సదరు టీచర్‌పై పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యి, తదుపరి చర్యలు తీసుకునేంత వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు.ప్రభుత్వ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ తప్పినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

